# పిరికివాని ప్రేమ



*     రచన : ప్రసాద్ చెరువు     *

గ్రామ రెడ్డి, నేను ఇంకా కొంతమంది కలిసి ఆంధ్రానుంచి వచ్చి 'ఇసాగర్'లో తలా యొక కోర్సు చదువుచున్నాము. మేము అందరము కలిసి ప్రక్క ప్రక్క రూములు 'గాంధి నగర్'లో తీసుకొని యుంటున్నాము. కాని అదృష్టవశాత్తు అతనికి మంచి అమ్మాయి గల ఇంటి యజమాని దొరికాడు. అమ్మాయి చాలా అందంగాను, అందమునకు తగ్గ కళ్ళు, అందమునకు తగ్గ యెత్తు, సన్నని నడుము కలిగి చూపరులను ఇట్టె ఆకట్టుకుంటుంది. అట్లాగే మన రెడ్డి మొదటి చూపులోనె ఇదయి, పొంగిపోయాడు. మేము యుంటున్న 'గాంధి నగర్' చాలా మాడరన్‌గా సివిలైజుడుగా యుంటుంది. ఇక్కడ ఆడా, మొగా అంతా ఉదయము 10 గం॥ బయలుదేరి యెవరి పనులకు వాళ్ళు వెళ్ళిపోతారు, సాయంత్రం 5 గం॥ కళ్ళా అంతా ఇంటికి వస్తారు: ఇక్కడ ఆడవారికి పూర్తి స్వాతంత్ర్యము వుంది. ఆడవారు యెవరితోనైనా మాట్లాడవచ్చు. ఇదే మనవైపు అయితే ఇద్దరి సంబంధము కట్టి 'ఊకర ఊక' లాగి వొదిలిపెట్టతారు. ఇక్కడ బస్సులో, సినిమా హాలులో కూడ ఆడవారికి అని వేరె స్థలము కేటాయించరు, యెవరు ముందువస్తె వారు కూర్చుంటారు. ఇక కాలేజిలలో ప్రతి అమ్మాయి వెంట యొక అబ్బాయి కంపల్సరిగా యుంటారు. ఇక్కడ యెక్కువ లవ్ మేరేజస్ జరుగుతుంటాయి. అట్లాగె మన రెడ్డికూడా చేసుకోవాలనుకొన్నాడు, అనుకొని కార్యక్రమములోనికి దిగాడు.

రెడ్డి నల్లగా, మీసాలు పెంచి, సిగరెట్ నోట్లో పెట్టుకొని టిటో నీగ్రోలాగా యుంటాడు. చూస్తె వీడు యెవడుడా ఇట్లా యున్నాడు అని అనుకోవలసినదే. వీటి అన్నిటికి తోడు అతను యుంటున్న ఇంటివారి మొగడు, పెళ్ళాం కూడా వుద్యోగమె. ఇద్దరూ ఉదయము వెళ్ళి సాయంత్రం వస్తారు. వీళ్ళని చూసేందుకు యొక ముసలి. ఆమె ఇంట్లో యుంటుంది. రెడ్డికి, ఆ అమ్మాయికి కాలేజి ఉదయమునే అయిపోతుంది. అక్కడినుంచి ఇంటిలోనే యుంటుంది అమ్మాయి, అప్పుడు అప్పుడు ఇతను ఇంటిలో కూర్చుని యెట్లా మాటాడాలా, యెప్పుడు బయటికి వస్తుందా అమ్మాయి, అమ్మాయని యెప్పుడు చూసి తృప్తి పొందుదాము అని ఆలోచించుతుంటాడు!

మేము, యెప్పుడన్నా కలిసినప్పుడు అమ్మాయి గురించి అడిగితె "ఆ అమ్మాయిని నేను పెండ్లి చేసుకుంటాను, మరి ఏమి అనుకుంటున్నారో. ఆ అమ్మాయి అచ్చంగా సెక్సీ క్వీన్‌గా యుంటుంది 'ఛాన్స్ పోతే రాదు' ఎట్లాగ పెండ్లి చేసుకోవటం అని

ఆలోచించుతున్నాను '' అని అంటాడు. కాని మేము అతనిని యేడిపించేందుకు, అమ్మాయి మిమ్మల్ని అసలు ప్రేమించలేదు అనుకో... అని అనుమానము వెల్లిబుచ్చితె, ''మీకు తెలియదు. ఆ అమ్మాయి నన్ను తప్ప ఇంకా ఎవర్ని ప్రేమించదు. అని నాకు బాగా నమ్మకముంది '' అని అనేవాడు, కాని ఇతనికి తగ్గ ఇంకో మన్మథుడు యుండేవాడు. ఇద్దరూ కలిసి రూము తీసుకొన్నారు. ఇద్దరూ ఆ రేఖని ప్రేమించుచున్నారు. యొకరికంటె యొకరు మంచి దుస్తులు వేసుకొని అమ్మాయి దగ్గర స్వయంవరంలో లాగా ఉండేవారు. ఇద్దరికి ఆ అమ్మాయివద్ద తగువువచ్చేది. నెలకాగానే నేను అంటే నేను అని రెంటు తీసుకొని వెళ్ళి ఇస్తానని పోట్లాడి ఆఖరికి రాజీపడి ఇచ్చేవాళ్ళు. వాళ్ళ ఉద్దేశ్యం, ఆ రేఖ కనిపించుతుందేమో వాళ్ళ ఇంటికి వెళ్ళినప్పుడు, అట్లాగయినా చూడవచ్చునని వాళ్ళ ఆశ. ఇంతలో తారీఖులు మారిపోయాయి, పరీక్షలు దగ్గర అవుతున్నాయి.

ఇద్దరూ చదువుతున్నారు. ఇద్దరూ అమ్మాయి యెప్పుడివరకు చదువుతే అప్పుడివరకే చదివే వాళ్ళు. అమ్మాయి పడుకోగానే నాకు నిద్ర వస్తోంది అని యొకడు పడుకుంటే ఇంకొకడు లైటు ఆర్పి పడుకునేవాడు. రాత్రిలో రేఖ కల్లముందు నిలుపుకునేవారు. అందులో యొకడు పరీక్షలు రాయకుండా, ఇటు ప్రేమ దక్కకుండా ఇంటికి వెళ్ళిపోయాడు. ఇక మన రెడ్డి అవస్త చెప్పన వీలు కాదు. అమ్మాయి మీద మనసు పోయి అవస్త పడి, పడి, ఆ అమ్మాయి మన వలలో పడదని నిశ్చయించుకొని ఆ రూము ఖాళీ చేసి ఇంకో అమ్మాయి యున్న రూములో చేరాడు. ఇప్పుడు మొదటి అమ్మయికి నమస్కారం పెట్టి ఇంకోదానికోసం వెతుకుతున్నాడు.

ఇంతలో మేము కలిసి 'ఏమి గురువుగారు' ప్రేమాయణం యెంతవరకు వచ్చినది అని అడుగుతే 'అమ్మయి నాకు సరిపోదు, అందుకని దానిని వదిలివేసినాను' అని యొక ముక్క అన్నాడు, దానికి మేము అసలు మీరు ఏమైన అడిగారా పెళ్ళి చేసుకుంటాను అని అంటే అంత ధైర్యం ఎక్కడిది అని అనేవాడు.

రెడ్డి కొత్త రూములో గృహప్రవేశము అయినాడు. అది డాబాపయిన ఇల్లు, దానికి ఎదురుగుండా మా యింటి ఓనరుగారి ఇల్లు

మీ...
మనోల్లాసమునకు




మెర్రి బనియన్లనే
ధరించండి
ఏజెంట్లు లేని ఊళ్ళలో ఏజెంట్లు కావలెను.
వివరాలకు :—
MERRY KNITTING CO.
TIRUPUR - 638604.

ఆ యింటిలో ఒక చిలకయుంటున్నారు. ఈ రెడ్డిగారి కాకి మనసు ఆ చిలకపై పడింది. అందుకని అమ్మాయి కనిపించేందుకు వీలుగా కిటికి దగ్గర కుర్చి వేసుకొని ఎప్పుడు బయటకు వస్తుందా అని చూస్తు గంటలు గడిపివేస్తాడు. వాళ్ళ ఇంటి గేటు చప్పుడు ఎన్ని సార్లు అయితే అన్ని సార్లు చూస్తునే యుంటాడు. అతను అక్కడ కిటికి ప్రక్కన కూర్చున్నప్పుడు నాకు పోస్టు క్లర్కు కిటికి దగ్గర కూర్చుని స్టాంపులు అమ్మటం గుర్తుకి వస్తుంది. ఇక మాకు సమయము దొరికినప్పుడు యేమి రెడ్డి గారు 'కొత్త పిట్ట ఎలా యున్నది' వ్యవహారము ఎంతవరకు వచ్చినది అని అనేవాళ్ళం. అన్నదే తడవుగా నేను లేకపోతే మీ ఉప ఏడుస్తుంది. అందుకని నేను కనిపించేటట్లు అక్కడ కూర్చుంటాను అని అంటాడు. మరి పెళ్ళి అంటే-అప్పుడేనా తొందరపడితే ఎట్లాగ అని అనెవాడు. మరి మీరు ఆమెతో ఎప్పుడన్నా మాటాడారా లేక లవ్ లెటరు వ్రాసారా అంటే అటువంటివి ఎందుకు గురు అని డైరక్టుగా అనేవాడు.

అమ్మాయి మామూలుగా మంచిది, అందరితో చాలా సోషలుగా ఉంటుంది. అలాగె మాతోను మాట్లాడుతుంది. అందుకని మీరు నన్ను ఒక సారి ఆమెకి పరిచయము చేయండి, తరువాత నేను చూసుకుంటాను అంటే, సరె నని ఒక రోజు తీసుకొని వెళ్తే-వాళ్ళ నాన్న కనిపించాడు కాని అమ్మాయి అసలు కనిపించ లేదు. ఇంతలో వాళ్ళ నాన్న అమ్మాయికి సంబంధాలు వెదకటం మొదలుపెట్టారు, ఒకటి ఖాయం చేసారు. పెళ్ళికూడా నిశ్చయము అయినది. ఇక మన రెడ్డిగారి పని చూడాలి! మేము ఏమి గురూ! చూస్తూ ఊరుకుంటున్నావు ఏమిటి అంటే, అమ్మాయివాళ్ళు మరాఠివాళ్ళు, మనం తెలుగువాళ్ళం, వాళ్ళు ఎట్లు మనకి ఇస్తారు అని వాపోయాడు. మరి ఇది ముందు ఏమి అయినది, అందరికి నా పెళ్ళాం, పెళ్ళాం అని చెప్పావుగా అంటే తమాషాకి అన్నాను, అంతేగాని నాకు ఎటువంటి భావం లేదు. ఒక సారి అమ్మాయితో మాట్లాడాలని పరిచయం చేయమన్నాగాని... అప్పుడు మేము, అందితె జుట్టు లేకపోతే కాళ్ళు అన్న సామెతలాగ ఉన్నది అనుకొన్నాము.

అంతా అయిపోయిన తర్వాత బయట పడిన విషయం ఏమిటంటే మనవాడు ధైర్యం చేసి అడుగుతే అమ్మాయి వీడిని చేసుకునేదే అని తెల్సి మేము చాలా విచారించాము. వెంటనే ధైర్యములేని పిరికిపీరుడు రూము ఖాళీ చేసి ఇంకొక చోట తీసుకున్నాడు. మేము, ఎప్పుడన్నా మాట్లాడుకొనేటప్పుడు, ప్రేమించి పెళ్ళి చేసుకోవాలంటే ధైర్యం కావాలని, పిరికితనం పనికి రాదని అనుకొంటుంటాము.


# కథాంజలి

[చక్కని కథల మాస పత్రిక]

స్థాపితం - 1938.

విడి ప్రతి — 0-40 పైసలు.

సంవత్సర చందా — రూ. 7-50.

(రెండు ప్రత్యేక సంచికలతోసహా)

నేడే చందాదారలుగా చేరండి.